ఆంధ్రజ్యోతి ప్రవాస

## ఎమ్‌జీఎమ్ఎన్టీ ఆధ్వర్యంలో డల్లాస్‌లో గాంధీ వర్ధంతి



**టెక్సాస్:** బ్రిటిష్ పాలకుల నుంచి భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ కృషి, ఆయన గొప్పతనాన్ని ప్రతిఒక్కరూ మననం చేసుకోవాల్సిన రోజు ఇదని ఎమ్‌జీఎమ్ఎన్టీ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ అన్నారు. అమెరికాలోని డల్లాస్‌లో ఎమ్‌జీఎమ్ఎన్టీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. దుర్మార్గుడి తూటాలకు గాంధీ చనిపోయారని, కానీ ఆయన సిద్ధాంతాలు ప్రపంచంలో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఆయన కొనియాడారు. గాంధీ సూచించిన సత్యం, అహింస, ప్రేమ, దయ, మర్యాద, సమానత్వం ప్రపంచలో ఎక్కడైనా ఆచరనీయమైనవని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్‌జీఎమ్ఎన్టీ బోర్డ్ డైరెక్టర్, కమ్యూనిటీ సభ్యులు షబ్నం మోడ్గిల్, జాన్ హమ్మద్, జాక్ గోద్వాని, కమల్ కౌశాల్, బీఎన్, కిరణ్, సరీ, హేమంత్, విశ్వనాథం, రజనీ, రాన్నా జానీ తదితరులు గాంధీకి ఘననివాళులు అర్పించారు. మహాత్మగాంధీ కేవలం భారతీయులకే కాకుండా ప్రపంచానికే ఆదర్శప్రాయమైన వ్యక్తని, గాంధీజీ ప్రేరణగా అనేక దేశాల్లో పౌరహక్కుల కోసం ఉద్యమాలు జరిగాయని పలువురు కొనియాడారు. అమెరికాలోని డల్లాస్‌లో అతిపెద్ద గాంధీ మెమోరియల్ 'మహాత్మగాంధీ మెమోరియల్ ప్లాజా' వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ముగింపు సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికీ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.